క్లుప్తంగా

అడవుల సంరక్షణపై అవగాహన



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

కరకగూడెం: అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని ఏడూళ్ళ బయ్యారం రేంజర్ తేజస్వి పేర్కొన్నారు. రఘునాథపాలెం గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్తులకు ఆమె అవగాహనా సదస్సు ఏర్పాటు చేయటం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్తగా పోడు పేరుతో అడవులను నరకొద్దని, వన్య ప్రాణులను వేటాడొద్దని సూచించారు. అలాగే అడవిలో నిప్పు పెట్టకూడదని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఓలు సూరయ్య, ఏడుకొండలు, రాందాసు పలువురు బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన



శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకుడు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం వద్ద ఉన్న చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం శ్రీరామ ఆగ్రో సర్వీసెస్, భద్రాద్రి బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో యువకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల బాధ్యులు మాట్లాడుతూ.. దాతల నుంచి సేకరించిన రక్తాన్ని సికిల్‌సెల్ అనేమియా, తలసేమియా బాధితులకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ జె.రమేష్, జీఎం కృష్ణ, శ్రీకాంత్, మేనేజర్ బి.రాజు, రవిచంద్ర, తిరుపతిరావు, సింధు, కిషోర్, సన్నీ, లోకేష్, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం



క్రీడాకారుడిని అభినందిస్తున్న వాకర్స్ టీమ్ సభ్యులు

మణుగూరురూరల్: ఇటీవల కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో మాస్టర్స్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన వంద మీటర రన్నింగ్ విభాగంలో జిల్లాలోని దుమ్ముగూడెం మండలం మారాయిగూడెంకు చెందిన ఆప్కా సతీష్ మూడో స్థానంలో నిలవగా.. మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ టీమ్ సభ్యులు బుధవారం శాలువాతో సన్మానించారు. అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోష్ వాకర్స్ టీమ్ సభ్యులు ఎస్.విజయభాస్కర్ రెడ్డి, రావులపల్లి రామ్మూర్తి, తాళ్ళపల్లి యాదగిరిగౌడ్, సామా శ్రీనివాస్‌రెడ్డి,వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వాగబోయిన నాగేశ్వరరావు, శంకర్, వంగా సంతోష్, కాంపాటి ప్రసాద్, కొరిమిల్ల శ్రీనివాస్, కునుకు రమేష్, సుమన్, రామిరెడ్డి, రాంబాబు, కిరణ్, రామకృష్ణ, బాబురావు, నవీన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మణుగూరుటౌన్: ప్రైవేట్ సెక్యూరిటీలో ఏడు సంవత్సరాలుగా పనిచేస్తూ అనారోగ్యంతో విధులకు గైర్హాజరవుతున్న సతీష్‌కు తోటి సెక్యూరిటీ గార్డులు బుధవారం ఆర్థిక సాయం అందించారు. రూ.32 వేలను అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రామవతార్, సుధాకర్‌లు, సుధీర్, గుత్తుల శ్రీను, శేఖర్ బాబు, యాకూబ్ పాషా, నర్సింహా, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, సాయిరాం, సంతోష్, రాజశేఖర్, రవి, శంకర్, రఘు, బాలకృష్ణ, ప్రేమ్‌కుమార్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పాలు, పండ్లు వితరణ

అశ్వారావుపేటరూరల్: స్థానిక అమ్మ సేవా సదనంలోని అనాథ వృద్ధులకు బుధవారం వితరణ అందించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ జన్మదినం సందర్భంగా స్థానిక ఆ సంఘం మండల అధ్యక్షుడు కురిశెట్టి నాగబాబు ఆధ్వర్యంలో ముందుగా అనాథశ్రమంలో కేక్ కట్ చేసి పంచారు. అనంతరం వృద్ధులకు ఉచితంగా పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ యూఎస్ ప్రకాశరావు, సొసైటీ చైర్మన్ సీహెచ్ సత్యనారాయణ, కట్టా శ్రీను, తాడేపల్లి రవి, చిక్కం గోపాలకృష్ణ, మద్దాల నాగేశ్వరరావు, రామస్వామి నాయుడు, టి.అప్పారావు, మట్లకుంట్ల కామేష్ పాల్గొన్నారు.

భద్రాచలంలో కేసుల ‘మోత’

- అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లపై నిఘా
- టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్
- ఇప్పటికే పలువురిపై కేసులు



ఇటీవల స్పెషల్ డ్రైవ్‌లో సీజ్ చేసిన వాహనాలతో పోలీసులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణం అటు వ్యాపార పరంగా అభివృద్ధి చెందటంతో పాటు నిత్యం రామయ్య దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. దీని కారణంగా భద్రాచలంలో ఉన్న అన్ని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. ఈ సమయంలో వాహనాన్ని నడపడమే కష్టంగా ఉంటుంది. వెనుక, ముందు వచ్చే వాహనాల హారన్లతో విసుగు వస్తుంటుంది. ఇప్పుడు దీనికి తోడు కొందరు ఆకతాయిలు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను మోటార్ సైకిళ్లకు బిగించుకుని వాడడంతో సమస్య తీవ్రతరమైంది. తోటి వాహన చోదకులకు ఇబ్బందికర పరిణామంగా తయారైంది. దీంతో ఆకతాయిల చేష్టలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కేసులు నమోదు చేస్తున్నారు.

పోలీసుల ఫోకస్..

అధిక శబ్దం కలిగిన సైలెన్సర్లతో ఆకతాయిలకు వినోదం లభిస్తున్నా.. తోటి వాహనదారులు, పాదచారులు మాత్రం భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో 2020లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అప్పటి భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ సురేష్ చర్యలు చేపట్టారు. భద్రాచలం పట్టణంలో పలు చోట్ల ప్రత్యేక డ్రైవ్‌లు చెప్పటి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను సీజ్ చేశారు. మధ్యలో ఈ ప్రక్రియపై ఎవరూ దష్టి పెట్టకపోవడంతో అక్కతాయిల ఆగడాలు పెరిగిపోయాయి. దీంతో ప్రస్తుత భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ ఆదేశాలతో భద్రాచలంలో నిత్యం ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తున్నారు. ఆకతాయిలను పట్టుకుంటున్నారు. దీంతో అధిక శబ్దం కలిగిన సైలెన్సర్లను వినియోగిస్తున్న వారిపై కేసుల మోత మోగుతోంది.

బిగించినా నేరమే..

అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వాడుతున్న వాహన చోదకులతో పాటు వాటిని వాహనాలకు బిగిస్తున్న మెకానిక్‌లపైనా కేసులు నమోదు చేసే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎవరైనా అలాంటి సైలెన్సర్లు బిగించాలని వస్తే వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని మెకానిక్‌కు సూచిస్తున్నారు.

ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్‌లు..



భద్రాచలంలో ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగుతున్నాయి. అధిక శబ్దం చేసే సైలెన్సర్లను మోటార్ సైకిల్‌కు అమర్చకూడదు. ఈ సైలెన్సర్లు అమ్మే దుకాణాలు భద్రాచలంలో లేక పోయినప్పటికీ వేరే దగ్గర నుంచి కొనుగోలు చేసి వాటిని భద్రాచలంలో బిగిస్తున్నారు. వాటిని బిగించే మెకానిక్‌లపైనా చర్యలు తీసుకుంటాం. చట్టం ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తాం.

– విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం ఏఎస్పీ

గురుకుల పాఠశాల సందర్శన



పాఠశాల సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ

మణుగూరురూరల్: మండలంలోని రాజీవ్‌గాంధీనగర్‌లో ఉన్న మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను మణుగూరు ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానం, కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. వసతి సౌకర్యాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యంపై పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం భుజించారు. కార్యక్రమంలో ఎంపీఓ పి.వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మేలు జాతి దూడల ప్రదర్శన



ప్రదర్శనను ప్రారంభిస్తున్న డాక్టర్ రాజేందర్

బూర్గంపహాడ్: ఐటీసీ బంగారు భవిష్యత్ ప్రోగ్రాం ద్వారా బైఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మేలుజాతి దూడల ప్రదర్శన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రాజేందర్ అతిథిగా హాజరై ప్రారంభించగా.. ప్రదర్శనలో 75 రకాల మేలు జాతి ఆవులు, గేదెలు, దూడలను ప్రదర్శించారు. బంగారు భవిష్యత్ ప్రోగ్రాం అధికారి జయప్రకాశ్, బైఫ్ సంస్థ రాష్ట్ర ముఖ్య అధికారి హేమంత్‌లు మాట్లాడుతూ.. పశు పోషణ, సాంకేతిక విధానాలు, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బైఫ్ సంస్థ క్షేత్ర అధికారి సదయ్య, టెక్నీషియన్ వెంకటరామిరెడ్డి, గ్రామస్తులు, రైతులు, పశు పోషకులు పాల్గొని ప్రదర్శనను వీక్షించారు.

వెంగళరాయ ప్రాజెక్ట్ దుస్థితిపై పోరాడుదాం



మాట్లాడుతున్న జలగం ప్రసాద్‌రావు

చండ్రుగొండ: వెంగళరాయ ప్రాజెక్ట్ దుస్థితిపై పోరాటం చేద్దామని మాజీ మంత్రి జలగం ప్రసాద్‌రావు రైతులకు సూచించారు. మండలంలోని సీతాయిగూడెంలో గల వెంగళరాయసాగర్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రాజెక్ట్ అలుగుకు పెద్ద ఎత్తున గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. వివిధ గ్రామాల రైతులు అక్కడికి చేరుకుని.. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రాజెక్ట్ పరిస్థితిని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లానని, బాధ్యులు ఈ నెల 17న పరిశీలించేందుకు వస్తున్నారని, వారికి పరిస్థితిని వివరించాలన్నారు. ఆయన వెంట కొడకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, మెదా మోహన్‌రావు, అంజన్‌రావు, కేశవులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకం

మణుగూరుటౌన్: మణుగూరు ఓసీలో పెట్టదలుచుకున్న ప్రైవేట్ లోడర్ టిప్పర్లను ఉపసంహరించుకోవాలని, పర్మినెంట్ సింగరేణి కార్మికులతోనే పనులు చేపట్టాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓసీ అధికారులకు వినతిపత్రం అందించారు. బుధవారం బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ ఆధ్వర్యంలో మణుగూరు ఓసీ, ఏరియా ఆస్పత్రిలో ఫిట్ సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. సింగరేణి ప్రైవేటీకరణను ఏఐటీయూసీ వ్యతిరేకిస్తోందన్నారు. నిలిచిపోయిన స్ట్రక్చర్ సమావేశాలు హైదరాబాద్‌లో నిర్వహించినట్లు, సమావేశాల్లో ఏఐటీయూసీ డిమాండ్ చేసిన న్యాయమైన సమస్యలపై సూత్రప్రాయ అంగీకరిం లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్లెల రామనర్సయ్య, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, సాయి ప్రకాశ్ చారి, పద్మావతి, దాట్ల సందీప్, చొప్ప సుధాకర్, రామారావు, రవికుమార్, కంది శంకర్ ఉన్నారు.

ఎంపీ వ్యాఖ్యలు సరికాదు

భద్రాచలంటౌన్: షెడ్యూల్ తెగల మీద అవగాహన ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలు సరికాదని, ఆదివాసులకు ఆమె క్షమాపణ చెప్పాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర అన్నారు. పట్టణంలోని రాజుపేట కాలనీలో బుధవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ సాక్షిగా మైదాన ప్రాంత కర్ణాటక రాష్ట్రంలో ఓసీ, బీసీ కులాలను, తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలు ఉన్న వాల్మీకి, బోయ కులాలను షెడ్యూలు తెగల్లో కలపాలని మాట్లాడటం ఆదివాసీ సమాజం వ్యతిరేకిస్తుందన్నారు. సమావేశంలో రేసు ఆదినారాయణమూర్తి, రేసు తిరుపతిరావు, కొర్స రామచంద్రయ్య, కోరం మురళి, శ్యామల గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తన డీలర్‌పై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న పాయం సత్యనారాయణ

చర్ల: మొక్కజొన్న బ్రాండ్ పేరుతో గిరిజన రైతులకు నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, పురుగు మందులు అంటకట్టిన డీలర్‌పై చర్యలు తీసుకోవాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. గోండ్వానా సంక్షేమ పరిషత్ బృందం రెండు రోజులుగా చర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న పంటలను పరిశీలించింది. బుధవారం మండలంలోని ఉయ్యాలమడుగు గ్రామంలో పలు గ్రామాల రైతులు తాము మోసపోయిన తీరును వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన స్పందిస్తూ.. గిరిజన రైతులను నట్టేట ముంచిన డీలర్, ఏజెంట్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.65 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం, వరప్రసాద్, రైతులు మడకం జీవన్, వాసం కన్నారావు, మడకం రాజశేఖర్, శ్యామల లక్ష్మణరావు, బాడిస సర్వేశ్వరరావు, కుంజా శ్రీను, శ్యామల శేఖర్, వాసం నాగేశ్వరావు, వాసం వెంకటేష్ పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

గుండాల: పురుగులమందు తాగి ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం ఆళ్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. రాయపాడు గ్రామానికి చెందిన ఓ యువతి ఇంట్లో వివాహం విషయంలో గొడవ జరగడంతో క్షణికావేశంలో పురుగులమందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆళ్లపల్లి ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దమ్మపేట: మండలంలోని పెద్దగొల్లగూడెం గ్రామ పరిధిలో విద్యుత్ సరఫరాలో నేడు (గురువారం) అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటరత్నం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం పెద్దగొల్లగూడెం గ్రామంలో విద్యుత్ ఫీడర్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రామ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు దీనిని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

రేపటి నుంచి విమోచన ఉజ్జీవ సభలు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం ఏఎస్ఆర్ కాలనీలోని విమోచన ప్రేయర్ మినిస్ట్రీస్ ప్రార్థనా మందిరంలో ఈ నెల 14 నుంచి 22వ వార్షిక ఉజ్జీవ మహాసభలు నిర్వహించనున్నట్లు రెవ.డాక్టర్ ప్రకాశరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాసభలు ఈ నెల 16 వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. సభలకు వాక్య సందేశకులుగా రాజమండ్రి వేటూ హెవెన్ మినిస్ట్రీస్ డాక్టర్ సంతోష్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

పోతమ్మ తల్లి తిరునాళ్లు..

దమ్మపేట: మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామ శివారులో ఉన్న శ్రీ ఏకుల పోతమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవాలు రేపటి (శుక్రవారం) నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డా భాస్కరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ 16 వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా ఆలయంలో అమ్మవారికి పలు రకాల పూజలు నిర్వహించి, మోరంపూడి వెంకటేశ్వరరావు, పొలిమెట్ల రవి సహకారంతో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రామాలయానికి కుర్చీలు వితరణ

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయానికి గ్రామానికి చెందిన తాపి మేస్త్రీ తాటిపూడి లక్ష్మణ్ బుధవారం 100 కుర్చీలు ఆలయం ఆవరణలో ఆలయ కమిటీ వారికి వితరణగా అందజేశారు. లక్ష్మణ్‌ను ఆలయ కమిటీ వారు శాలువాతో సన్మానించి, కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

దశదిన కర్మకు..

ములకలపల్లి: రింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కీసరి వెంకటరమణ కుటుంబానికి తాళ్లపాయకు చెందిన ఆదివాసీ సంఘ నాయకులు, విలేఖరి గద్దం ఉదయ్‌కుమార్ రూ.3 వేల విలువ గల నిత్యావసర వస్తువులను వితరణగా అందజేశారు. వెంకటరమణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. బుధవారం నిర్వహించిన దశదిన ఖర్మలో పాల్గొన్న ఉదయ్‌కుమార్, వెంకటరమణకు కుటుంబీకులకు బియ్యం, వస్తువులు వితరణగా అందించారు.

సమ్మక్క–సారక్క జాతర ప్రారంభం



రాయిపాపయ్య ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న భక్తులు

గుండాల: ఆళ్లపల్లి మండలం సంధిబంధం గ్రామానికి చెందిన బొమ్మల వంశీయుల ఇలవేల్పు సమక్క–సారక్క జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం కర్ర దింపుట నిర్వహించి, బుధవారం దేవుడిని గర్భగుడికి తీసువచ్చి ఒక్కపొద్దులు ఉన్నారు. గురువారం వనం రాకతో నిండు జాతర ప్రారంభమవుతుంది. కాగా గురువారం గంగాస్నానం, మండమెలుగుట నిర్వహిస్తారు. శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. జాతర సందర్భంగా వాలీబాల్ క్రీడలను టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జోగ రాంబాబు ప్రారంభించారు. ఈసం రవీందర్, భోజ్య, పాపారావు, సత్యనారాయణ, జనార్ధన్, జోగసారయ్య, గౌరయ్య, రమేష్, బొర్రయ్య, ఈసం సమ్మయ్య, కనకరాజు, వసంతరావు, రామచంద్రయ్య, బాబు, రామయ్య, సత్యం, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

రాయిపాపయ్య జాతర..

నాయకపోడు కులదైవం రాయి పాపయ్య (లక్ష్మీదేవర) జాతరను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా ఘనంగా ప్రారంభించారు. సాయంత్రం గుట్ట నుంచి దేవుడిని గర్భగుడికి చేర్చారు. అనంతరం గర్భగుడిలో మండ మెలిగి గంగాస్నానం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డోలీ చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహిస్తూ, నృత్యాలు చేశారు. గురు, శుక్ర వారాల్లో ఈ పండగను ఆచార సాంప్రదాలతో ఘనంగా జరుపుతామని కుల పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో చేబోతు రంజీత్, రవి, రాజు, రమేష్, దేవేందర్, గిరిబాబు, సింగం కుమార్, వీరకుమార్, సీతారాములు, శోభన్‌బాబు, రాజబాబు, నగేష్, సాయి, మేకల సమ్మయ్య, గోవింద నర్సింహరావు, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌వలలో పడి మోసపోయిన వ్యక్తి

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల గ్రామానికి చెందిన యదారి మురళి అనే వ్యక్తి సైబర్ వలలో పడి రూ.4వేలు మోసపోయాడు. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం.. మంగళవారం ఉదయం ఓ వ్యక్తి ఎస్‌బీఐ ఇన్సురెన్స్ నుంచి ఫోన్ చేసి మీ నాన్నకు ఇన్సురెన్స్ అమౌంట్ రూ.18వేలు వచ్చిందని తెలిపాడు. ఆ అమౌంట్ మీ ఖాతాలో జమ కావాలంటే మీరు వెంటనే రూ.2వేలు చెల్లించాలని చెప్పడంతో ఫోన్ పే చేశాడు. మరో పది నిమిషాల తర్వాత ఫోన్ చేసి మరో రూ.2వేలు కొట్టండి మొత్తం అమౌంట్ మీ అకౌంట్‌లో పడుతుంది అని నమ్మబలకడంతో మరో రెండు వేలు ట్రాన్స్‌ఫర్ చేశాడు.

అనంతరం నిందితుడు ఫోన్ చేసి మీ అకౌంట్‌లో ఇన్సురెన్స్ డబ్బులు పడ్డాయి బ్యాంకుకు వెళ్లి చెక్ చేసుకోమని చెప్పాడు. దీంతో బాధితుడు హుటాహుటీన లక్ష్మీనగరం గ్రామంలోని ఎస్‌బీఐ బ్యాంకుకు వెళ్లి సమాచారం తెలుసుకోగా ఎటువంటి అమౌంట్ పడలేదని చెప్పడంతో మోసపోయానని గ్రహించాడు. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపాడు.

విద్యార్థుల క్షేత్ర సందర్శన



తడి నేలల క్షేత్ర అవగాహనకు ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు

అన్నపురెడ్డిపల్లి(చండ్రుగొండ): మండలంలోని ఎర్రగుంట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తడి నెలలపై అవగాహన కోసం బుధవారం క్షేత్ర సందర్శనకు తీసుకెళ్లారు.విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన రాష్ట్రీయ అన్వేషికా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా మోదుగులకుంట చెరువును సందర్శించారు. తడినేలలు తదితర అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబురావు, సరిత, వెంకటేశ్వర్లు, సుశీల, సీఆర్‌పీ శిరీష పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపులను పునఃప్రారంభించాలి

మణుగూరురూరల్: ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు మండలంలో గిరిజన మహిళా సొసైటీ ఇసుక ర్యాంపులను పునఃప్రారంభించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు సోలం హరిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజన ప్రజల ఉపాధిని దొబ్బతీసేందుకు ఇసుక ర్యాంపులను నిలిపివేసి ప్రజాపాలకులు రైజింగ్ కాంట్రాక్టర్లతో బేరసారాలకు తెరలేపారని ఆరోపించారు. సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు మడి రమేష్, కంగాల ప్రవీణ్, గొగ్గెలా కోటి, గనిబోయిన రాము, మడకం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

‘సీతారామ’ నీరు ఇవ్వాలి



సీతారామ కాల్వ వద్ద ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

చండ్రుగొండ: సీతారామ కాలువ ద్వారా చండ్రుగొండ మండలంలో పారుతున్న గోదావరి జలాలు స్థానిక వ్యవసాయ రంగానికి అందించాలని సీపీఎం మండల కార్యదర్శి పెద్దిని వేణు డిమాండ్ చేశారు. మండలంలోని బెండాలపాడు గ్రామశివారులో ప్రవహిస్తున్న సీతారామ కాలవ వద్ద బుధవారం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఖరీఫ్ సీజన్ కల్లా గోదావరి జలాలు స్థానిక రైతులకు అందుబాటులో తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఐలూరి రామిరెడ్డి, విప్పర్ల వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటాచారి, రాయి రాజా, ఎస్‌కె.నాగుల్‌మీరా పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

ములకలపల్లి: ములకలపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గాడి తిరుపతిరెడ్డి కుటుంబాన్ని తెలంగాణా నీటి పారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు పరామర్శించారు. తిరుపతిరెడ్డి తండ్రి పుల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం ఏర్పాటు చేసిన దశదిన ఖర్మలో విజయబాబు పాల్గొన్నారు. పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుంపుల రవితేతు, నాగళ్ల వెంకటేశ్వరరావు, అనుమల సత్యనారాయణ, పర్వతనేని అమర్‌నాథ్, పువ్వాల మంగపతి, తన్నీరు నాగయ్య, కారం సుధీర్, నల్లమోతు జగదీశ్, కొప్పుల రాంబాబు, సురభి రాజేశ్ తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పుల్లారెడ్డి దశ దిన ఖర్మలో పాల్గొని, చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు.

ఉచిత వైద్యశిబిరం

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాత నారాయణరావుపేట గ్రామంలో డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. 65 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. క్షయ వ్యాధి, సీజనల్ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వడదెబ్బపై తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. హెల్త్ క్యాంప్‌లో సూపర్‌వైజర్ సాగర్, ఎంఎల్‌హెచ్‌పి సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ చలపతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవయ్య జన్మదిన వేడుకలు

చండ్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో బుధవారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ లంకా నర్సింహారావు, పి.క్రాంతికుమార్, పి.మంగయ్య, ఆర్.శ్రీనివాస్, ఆకుల రాంబాబు, పి.శ్రీను, వీరబాబు పాల్గొన్నారు.

ఐద్వా ఆవిర్భావ దినోత్సవం



దుమ్ముగూడెం: ఐద్వా జెండాను ఆవిష్కరిస్తున్న మహిళలు

భద్రాచలంఅర్బన్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భవ దినోత్సవాన్ని బుధవారం భద్రాచలంలో ఘనంగా నిర్వహిచారు. సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా నాయకురాలు నాదెళ్ల లీలావతి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. స్త్రీ, పురుషుల అసమానత్వాన్ని తొలగించడం కోసం, ప్రజాస్వామ్యం సమాన హక్కుల కోసం ఈ సంఘం పనిచేస్తుందని ప్రకటించారు. బలవంతపు పెళ్లిళ్లు, బాల్యవివాహాలు, బహుభార్యత్వం తదితర సమస్యలపై స్త్రీలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమలో ఐద్వా నాయకురాళ్లు జీవన జ్యోతి, జి.నాగలక్ష్మి, ఎం.సుబ్బలక్ష్మి, దేవి, డి.నాగలక్ష్మి, ఎం.కృష్ణకుమారి, శాంతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని ములకపాడు సెంటర్‌లో బుధవారం అఖిలభారత మహిళా సంఘం ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల అధ్యక్షురాలు పూనెం కనకదుర్గ అధ్యక్షతన సభ నిర్వహించగా.. మాజీ డివిజన్ అధ్యక్షురాలు కొర్స చిలకమ్మ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళలపైన జరుగుతున్న అత్యాచారాలు అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 1981లో ఏర్పడిన నాటి నుంచి మహిళల సమస్యల పైన అనేక ఉద్యమాలు పోరాటాలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి మిడియం జయ, వాగే రామలక్ష్మి, పూనం ఊర్మిళ, సంధ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.